కర్నూలు | నంద్యాల
వార్త
2 ఫిబ్రవరి 2026 సోమవారం పేజీలు 4

## పూజాసంకల్పం..
# లక్ష.. కుంకుమార్చన..!



శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త.

పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు శ్రీ అమ్మవారికి లక్షకుంకుమార్చన నిర్వహించారు. ఈ లక్షకుంకుమార్చనలో భక్తులు పరోక్షసేవగా పాల్గొనే అవకాశం కూడా కల్పించబడింది. కాగా మొత్తం 10మంది భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చనను జరిపించుకున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, న్యూఢిల్లీ ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ పూజలను నిర్వహించుకున్నారు. కాగా లక్ష కుంకుమార్చనలో ముందుగా పూజాసంకల్పం పఠించబడింది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజను నిర్వహించడం జరిగింది. అనంతరం లక్షకుంకుమార్చన జరిపించబడింది. కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్చించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కొంటున్నారు. ఈ లక్షకుంకుమార్చన జరిపించుకోవడం వలన కష్టాలు తొలగిపోతాయని, సర్వశుభాలు కలుగుతాయని, అభీష్టాలు సిద్ధిస్తాయని, సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని, సంసారం వృద్ధిలోకి వస్తుందని, సంతాన సౌఖ్యం కలుగుతుందని, పూర్వ జన్మదోషాలు తొలగిపోతాయని చెప్పబడుతోంది. కాగా శ్రీశైల క్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకునేందుకువీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవను నిర్వహిస్తోంది.

# మాలధారణం.. నియమాల తోరణం..!

- శివ నామాలతో శోభిల్లుతున్న ఆలయాలు
- గురు స్వాముల సేవలో దీక్షాధారులు



**గజ గజ వణికే చలిలో వేకువ జామునే చన్నీటి స్నానం. రాళ్ళు, ముళ్లు గుచ్చుకున్నా కాళ్లకు చెప్పులు లేకుండానే నడక. పట్టు పరుపులు ఉండవు. పట్టె మంచాలు ఉండవు. అంతా కఠిక నేలపైనే నిద్ర, చెడు అలవాట్లకు దూరం. క్రమశిక్షణ. ఇవి మాలధారుల నిబంధనలు.. సహజంగా ఏ స్వామి మాలధారణ చేసినా ఈవిధమైన నిబంధనలే ఉంటాయి. 41 రోజులు, 21 రోజులు, 11 రోజులు ఇలా దీక్షలు చేపడుతుంటారు. ఏ దీక్ష చేపట్టినా ఆ భగవంతుడి కరుణా కటాక్షాల కోసమే..హర.. హర.. మహాదేవ ... అంటూ స్వాముల శరణుఘోషతో ప్రస్తుతం పట్టణాలు, గ్రామాలు మార్మోగుతుఉన్నాయి.**





ఎమ్మిగనూరు క్రైం, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:

స్వాముల మాలధారణతో ఆధ్యాత్మిక చింతన భావం పెరుగుతోంది. ఈ 41 రోజుల పాటు స్వామి వారి కఠిన దీక్షతో మంచి ఆరోగ్యం కూడా లభిస్తుంది. ఏటా జనవరి, ఫిబ్రవరి నెలల్లో స్వాములు మాలధారణ చేస్తుంటారు. మాఘ మాసం రెండు నెలల్లో మండలి దీక్ష, లింగ దర్శ నానికి వెళ్లే భక్తులతో శ్రీశైలం కిటకిటలాడుతుంది. ఈ ఏడాది అధిక సంఖ్యలో స్వాములు మాల ధరించారు. ఎమ్మిగనూరు నియోజక వర్గ వ్యాప్తంగా సుమారు వేల సంఖ్యలో స్వాములు మాల ధరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది గ్రామాల్లో స్వాముల సంఖ్య మరింత పెరిగింది.

**క్రమశిక్షణకు మారు పేరు..!**

స్వామి మాలధారణ 41 రోజులు, 21రోజుల పాటు నియమ, నిష్ఠలతో ఆచరించే స్వాములు శారీరకంగా, మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. ప్రవర్తనలో చాలా మార్పు వస్తుంది. సత్ప్రవర్తన మంచి ఆలోచనకు దారితీస్తుంది. శాకాహారం తీసుకోవడం, చిన్న,పెద్ద, కుల, మత, ఆర్థిక తారతమ్యం లేకుండా అందరూ ఒక చోట ఉండి పూజలు చేస్తుంటారు. మాలధారణ చేసిన భక్తులు 41, 21రోజుల పాటు కఠోర దీక్ష చేస్తారు. అనంతరం గురుస్వాములు ద్వారా ఇరుముడినని కట్టి శ్రీశైలంకు వెళ్లి ఇరుముడిని మల్లికార్జున స్వామికి సమర్పిస్తారు.

**దీక్షలు..!** అయ్యప్పస్వామి, శివ దీక్షలు మండల దీక్ష అంటే...

• వివరాలు 2లో

# బడ్జెట్లో రైల్వే.. హవా ..!

**: రైల్వే రంగానికి భారీ కేటాయింపులు**



**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2026న ప్రవేశపెట్టిన 2026 27 కేంద్ర బడ్జెట్లో , రైల్వే రంగానికి భారీ కేటాయింపులు జరిగాయి. కర్నూలు మరియు ఆంధ్రప్రదేశ్ రైల్వే కి సంబంధించి దేశవ్యాప్తంగా ప్రకటించిన 7 కొత్త హైస్పీడ్ రైల్ కారిడార్లలో హైదరాబాద్ -బెంగళూరు మార్గం ఒకటి . ఇది కర్నూలు మీదుగా వెళ్లే అవకాశం ఉండటంతో ఈ ప్రాంత కనెక్టివిటీ గణనీయంగా పెరగనుంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి దృష్ట్యా కర్నూలు జిల్లాలో బళ్లారిడోన్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు రైల్ ఓవర్ రైల్ నిర్మాణానికి సుమారు ..350 కోట్లు గతంలోనే మంజూరయ్యాయి, ఈ బడ్జెట్లో ఇలాంటి పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల విడుదలపై దృష్టి సారించారు .**

కర్నూలు ఫిబ్రవరి 01 ప్రభాతవార్త ప్రతినిధి : కర్నూలు సిటీ స్టేషన్ వంటి కీలక స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఆధునీకరించడానికి, మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాల కోసం నిధులు కేటాయించబడ్డాయి. కర్నూలు నుండి ఎమ్మిగనూరు, ఆదోని మీదుగా తోర్నగల్ వరకు కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు చర్చల దశలో ఉన్నాయి. రైల్వే రంగానికి ఈ ఏడాది రికార్డు స్థాయిలో ..2,78,030 కోట్లు కేటాయించారు. రైలు ప్రమాదాల నివారణకు కవచ్ 4.0 వ్యవస్థను మరింత విస్తరించడానికి ప్రాధాన్యత ఇచ్చారు కోవిడ్ సమయంలో నిలిపివేసిన సీనియర్ సిటిజన్ రైల్వే టికెట్ రాయితీలను తిరిగి పునరుద్ధరించే అంశంపై సానుకూల నిర్ణయం వచ్చే అవకాశం ఉందని సమాచారం. కేంద్ర బడ్జెట్ 202627.. మూలధన వ్యయం రూ. 12.20 లక్షల కోట్లు.. 2026 27 ద్రవ్యలోటు 4.3 శాతంగా అంచనా.. 2027లో రూ. 28.70 లక్షల కోట్ల పన్ను వసూళ్ల అంచనా..రక్షణ రంగానికి రూ. 5,94,585 కోట్లు. గ్రామీణాభివృద్ధికి రూ. 2,73,108 కోట్లు.హోంశాఖకు రూ. 2,55,234 కోట్లు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 1,62, 671 కోట్లు. విద్య రంగానికి రూ. 1,39,239 కోట్లు.ఇంధన రంగానికి రూ. 1,09,029 కోట్లు. ఆరోగ్య రంగానికి రూ. 1,04,599 కోట్లు. రవాణా రంగానికి రూ. 5,98,520 కోట్లు. పట్టణాభివృద్ధికి రూ. 85,522 కోట్లు.. కేటాయించారని సమాచారం.

**రైల్వే బడ్జెట్లో కర్నూలుకు ప్రాధాన్యం ఇవ్వాలి:** సీపీఎం, సీపీఐ, ప్రజాసంఘాలు

202627 రైల్వే బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తగిన న్యాయం జరగలేదని, ప్రాధాన్యత కల్పించి ఎక్కువ నిధులు కేటాయించాలని ఆవాజ్ కమిటీ, సీపీఎం సహా వివిధ ప్రజా సంఘాలు మరియు రాజకీయ పార్టీలు అభిప్రాయపడుతున్నాయి. నగర రైల్వే సౌకర్యాల మెరుగుదల కోసం నిధులు ఇవ్వకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాయి. కర్నూలు జిల్లాకు బడ్జెట్లో తగిన ప్రాధాన్యత లభించలేదని, జిల్లా కేంద్రానికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రజాసంఘాలు, ఆవాజ్ కమిటీ డిమాండ్ చేశాయి. జిల్లాలో రైల్వే మౌలిక సదుపాయాల కల్పనకు రాబోయే బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించాలని సీపీఎం, సిపిఐ కోరుతున్నాయి. నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం వహిస్తే, రాజకీయ పార్టీలు మరియు ప్రజా సంఘాలు ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించాయి. మౌలిక వసతుల కల్పన, కొత్త రైల్వే లైన్లు మరియు సౌకర్యాల కోసం నిధులు పెంచాలని డిమాండ్లు ఉన్నాయి. మొత్తంగా, కర్నూలు రైల్వే రంగానికి మరిన్ని నిధులు, మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అందరూ అభిప్రాయపడుతున్నారు.

## జగన్ వెంటనే మీ పార్టీ నుంచి అంబటిని సస్పెండ్ చేయ్

**– అంబటి నాలుకను టిడిపి కార్యకర్తలు కోస్తారు జాగ్రత్తా**
**– మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



నందికొట్కూరు,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:

దోచుకునేందుకు అధికారం, ఆదాయం పోయిందని వైసిపి నాయకులకు ఆక్రోసం పెరిగి ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై సభ్య సమాజం సిగ్గు పడేలా బూతులు తిట్టిన వైసిపి నాయకులు మాజీ మంత్రి అంబటి రాంబాబు ను జగన్ వెంటనే సస్పెండ్ చేయాలని సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన శ్రీకొలను భారతి అమ్మవారిని దర్శించుకొని హోమం విశేష పూజలు నిర్వహించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతు సి.ఎం.చంద్రబాబుపై తీవ్ర పదజాలంతో దూషించిన అంబటి రాంబాబు వెంటనే చంద్రబాబు కు బహిరంగా క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో టిడిపి కార్యకర్తలు నీ నాలుకను కోస్తారు జాగ్రత్త అంటూ బైరెడ్డి హెచ్చరించారు. కల్లుతాగిన కోతిలా ఎలా పడితే అలా మాట్లాడుతావా అంబటి నాటుసారా లేక గంజాయి మత్తులో ఉన్నావా, చదువుకున్నావ్ భాధ్యత గల పదవులు అనుభవించావ్ ఒక సి.ఎం. ను బూతులు తిట్టడం కనీసం సిగ్గు ఉండాలి కదా, ఇలాంటి వాళ్ళ నీ వైసిపిలో ఉంటే చెడ్డపేరే కాక నీ పార్టీ మునిగి పోతుంది జగన్ వెంటనే అంబటిని పార్టీలో నుంచి సస్పెండ్ చేసి నీ నిజాయితీని నిరూపించుకో అంటూ ఆయన జగన్‌కు సలహా ఇచ్చారు. నీ అదృష్టం బాగుండి ఒక సారి సి.ఎం.అయ్యావు. నీ అనేక తప్పుల వలన పడిపోయావ్ నీ చుట్టూ అంబటి లాంటి వారు ఉంటేనీ వైసిపియే మునిగి పోతుందని వైసిపి అధినేతను బైరెడ్డి ఘాటుగా హెచ్చరించారు. అంబటితో పాటు జగన్ కూడా చంద్రబాబుకు బేషరత్‌గా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## కమనీయం శ్రీ కౌలుట్ల చెన్నకేశవస్వామి రథోత్సవం

**– రథోత్సవంలో పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ**

దేవనకొండ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;

మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టులో వెలిసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవస్వామి రథోత్సవం దేవదాయశాఖ ఈఓ వీరయ్య ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య ఆదివారం రథోత్సవం కమనీయంగా జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లె రంగడు, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ రాజశేఖర్‌లు హాజరై రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సీఐ వేణుగోపాల్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ముడుపులు చెల్లించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప, రామారావునాయుడు, కప్పట్రాళ్ల మల్లికార్జున, మల్లికార్జునగౌడ్, సర్పంచ్ భాస్కర్, శాంతికుమార్, రాజగోపాల్‌గౌడ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారం, నగదు స్వాహా..!

**: ఎస్సై ఆధ్వర్యంలో క్లూస్ టీం రంగంలోకి..**

ఆదోని క్రైమ్ ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



ఆదోని మండలం పాండవగల్లు గ్రామంలో గుర్తుతెలియని దుండగులు పూజారి వీరాంజనేయులు ఇంటిని టార్గెట్‌గా చేసుకుని భారీ చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో భద్రపరిచిన ఒకటిన్నర తులాల బంగారం, 24 తులాల వెండి వస్తువులు, రూ.30 వేల నగదును దొంగలు అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఈ ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది.ఉపాధి కోసం వీరాంజనేయులు కుటుంబం గత కొంతకాలంగా బెంగళూరులో నివాసం ఉంటోంది. ఇంటి అవసరాల నిమిత్తం భార్య సరస్వతి, కుమారుడు శివ గ్రామానికి వచ్చి ఇంటిని తెరిచి చూడగా రెండు తలుపులు, బీరువా పగలగొట్టిన ఆనవాళ్లు కనిపించడంతో అవాక్కయ్యారు. వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించగా, వారు పోలీసులకు తెలియజేశారు. పెద్ద తుంబలం పోలీస్‌స్టేషన్ ఎస్సై విద్యాశ్రీ ఆదేశాల మేరకు ఇద్దరు కానిస్టేబుళ్లు సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. అనంతరం బాధితులు పెద్ద తుంబలం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బంగారం, వెండి, నగదు కలిపి సుమారు రూ.5 లక్షల వరకు నష్టం జరిగిందని వారు వాపోయారు. కష్టపడి సంపాదించిన సొమ్ము దొంగల చేతికి పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. చోరీ ఎప్పుడు జరిగిందనే విషయంపై తమకు స్పష్టత లేదని, శనివారమా లేక గతవారమా అన్నది తెలియదని బాధితులు తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై విద్యాశ్రీ ప్రత్యేక చొరవతో కర్నూలు నుంచి క్లూస్ టీం గ్రామానికి చేరుకుని వేలిముద్రలు సేకరించింది. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బనగానపల్లె లో మంత్రి సుడిగాలి పర్యటన



బనగానపల్లె ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :

రాష్ట్ర రోడ్లుమరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదివారం పట్టణం లోని సుడిగాలి పర్యటన చేశారు మరియు పరిసర ప్రాంతాల్లో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ముందుగా బనగానపల్లె - కోవెలకుంట్ల బైపాస్ రోడ్డు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జుర్రేరు వాగు ముంపు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను తెలుసుకున్నారు.జుర్రేరు వాగు సైడ్ వాల్ మరియు వాకింగ్ ట్రాక్ పనులను తనిఖీ చేశారు.అనంతరం కూరగాయల మార్కెట్‌లో నిర్మిస్తున్న చేపలు, మాంసం దుకాణాల పనులను పరిశీలించారు.బస్ స్టేషన్ సమీపంలో డ్రైనేజ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు.నూతన షాది ఖానా నిర్మాణాన్ని పరిశీలించారు.పాత ఎమ్మార్వో కార్యాలయం పునరుద్ధరణ పనులపై సూచనలు చేశారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి రాజ్ డి ఈ నాగ శ్రీనివాసులు ఏ ఈ ఈ రమణ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలి.. మాజీ ఎమ్మెల్యే కాటసాని

- రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి
- మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి అమానుషం : కాటసాని

బనగానపల్లె ఫిబ్రవరి 1 ప్రభాత వార్త :

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని రాష్ట్ర గవర్నర్ జోక్యం కల్పించుకొని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. పట్టణములోని ఆదివారము మాజీ ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు విచ్చలవిడిగా వైసిపి నేతలపై దాడులకు పాల్పడుతున్నారని ఇది ఎంత మాత్రమూ సహించరాని దని అన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి అమానుషం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో ఎ టువంటి కల్తీ నెయ్యి వాడలేదని సిబిఐ కోర్టుకు తెలిపినప్పటికీ ఆ విషయాన్ని తెలుగుదేశం పార్టీ జీర్ణించుకోలేక వైసీపీ నాయకుల పై దాడులకు తెగబడుతున్నారని ఈ పరిస్థితుల్లో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పయని రాష్ట్రం లో రాష్ట్రపతి పాలన విధించడం ద్వారా రాష్ట్రంలో శాంతి నెలకొంటుందని తెలిపారు. వైసిపి నాయకులపై ఈ దాడులు ఇదేవిధంగా కొనసాగితే వాటిని ఎదుర్కొనేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుధాకర్ రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, యాగంటి పల్లె వైఎస్ఆర్సిపి నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాయలసీమ ఎత్తిపోతల పథకంపై రేవంత్‌రెడ్డి చంద్రబాబు మధ్య చీకటి ఒప్పందం

**- చంద్రబాబుది డైవర్సన్ పాలిటిక్స్ : రాంబాబుపై రాజకీయ కక్ష**

నందికొట్కూరు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

రాయలసీమ ఎత్తిపోతల పథకం పై రేవంత్‌రెడ్డి చంద్రబాబుల మధ్య కుదిరిన రహస్య ఒప్పందపై అసెంబ్లీలో చర్చించడం జరిగిందని, రాయలసీమ ఎత్తిపోతల పథకం పై రైతులకు తెలియజేసేందుకే ఈ నెల 5వ తేదీన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాంబూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు తరిగోపుల వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వైసిపి రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా బైరెడ్డి సిద్దార్థరెడ్డి మాట్లాడుతు ఏదైన స్కీం గురించి వచ్చినపుడు వెంటనే చంద్రబాబునాయుడు డైవర్సన్ పాలిటిక్స్ చేస్తాడని, అందులో బాగమే వైసిపి హాయాంలో కల్తీ నెయ్యి జరగలేదని, ఆలయంలో శుద్ధి కార్యక్రమం చేసి వెళుతున్న అంబటి రాంబాబు పై దాడి చేసి అరెస్టు చేశారని, గతంలో కూడా తిరుపతిలో చెవిరెడ్డిని, నెల్లూరులో ప్రసన్నకుమార్‌రెడ్డిని, పిన్నెల్లి బ్రదర్స్,నేడు అంబటి రాంబాబు పై కేసు పెట్టారని, నేడు అధికారం ఉందని అక్రమ అరెస్టులకు పాల్పడితే వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని చర్యకు ప్రతి చర్య ఉంటుందని, ఇప్పటికే 18 నెలలు గడిచి పోయిందని, ఇక రెండు సంవత్సరాలు పూర్తి అయితే ఎన్నికల మొదలవుతాయని వచ్చేది జగనన్న ప్రభుత్వమే అని టిడిపి రౌడీ మూకల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని ఆయన హెచ్చరించారు. తిరుపతి లడ్డులో జంతువు కొవ్వు కలపలేదు అని సిట్ చేప్తే చంద్రబాబు యూటర్న్ తీసుకొని దాడులకు పాల్పడుతున్నారని, సనాతన ధర్మం అంటూ తిరుగుతున్న పవన్‌కళ్యాణ్, చంద్రబాబు కలిసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని చంద్రబాబు ప్రభుత్వం శాశ్వతం కాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,



## షర్మిలరెడ్డి చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయండి

డోన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు గార్లపాటి మద్దిలేటి అన్నారు ఆదివారం పట్టణంలోని కార్యాలయం నందు మాట్లాడుతూ సోమవారం నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరున యథావిధిగా కొనసాగించాలని కోరుచూ అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం నుండి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ప్రారంభిస్తున్నారని పేర్కొన్నారు బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకానికి తోట్లు పొడుస్తూ మహాత్మా గాంధీ గారిని అవమాన పరుస్తూ పేదల పని హక్కులు కాలరాస్తూ జీవించే హక్కును హరించి వేస్తుందని వారు విమర్శించారు బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి పరిరక్షణ యాత్ర పేరిట అన్ని నియోజకవర్గాల్లో పర్యటన చేస్తుందని కావున ఈ పర్యటనకు నంద్యాల జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ విభాగాల చైర్మన్లు హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు జనార్ధన్ ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్ గోపీనాథ్ పటాన్ మహబూబ్ హుస్సేన్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.



పెద్దకర్మ
తేది: 02-02-2026
సోమవారం మధ్యాహ్నం 12 గం॥లకు
కర్మస్థలం
వెలుగోడులోని మా స్వగృహం నందు జరుపబడును.
కావున తామెల్లరు విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని తెలియజేయడమైనది.
గ్రామ అభివృద్ధికి, దేవాలయాలకు, విద్యకు, హిందూ సమాజ అభివృద్ధికి పాటుపడిన మహనీయులు
కీ.శే. శ్రీ డా॥ చంద్ర శివ శంకర రెడ్డి గారు
జననం: 09-08-1940 మరణం: 23-01-2026
కుమార్తెలు - అల్లుళ్లు
కీ.శే. శ్రీలత - బి.శ్రీనివాసరెడ్డి
హారిణి - బి.వెంకటేశ్వర రెడ్డి
శైలజ - ఇ. విజయేంద్ర రెడ్డి
భార్య సీతామహాలక్ష్మమ్మ Ex M.P.P
కుమారుడు రాజశేఖర రెడ్డి
కోడలు శారద
మనవళ్ళు, మనువరాళ్ళు, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు
సెల్: 9701230055

# విజయాడైరీ చైర్మన్‌గా యస్.వి.జగన్‌మోహన్‌రెడ్డి అనర్హుడు



**నంద్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్తప్రతినిధి :** విజయా పాల డైరీ చైర్మన్‌గా యస్.వి.జగన్ మోహన్‌రెడ్డి అనర్హుడని భూమాజగత్‌విఖ్యాత్‌రెడ్డి సంచలన అరోపన చేశారు. అదివారము నంద్యాల లో జగత్ విఖ్యాత్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ విజయా పాల డైరీ వ్యవహారముపై యువనేత భూమాజగత్వ్యఖ్యాత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. మాచినేనిపల్లెనామినేషనప్ వేయలేదన్న విషయం అందరికి తెలిసిందే అన్నాకరు. నామినేషన్ వేశానంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నము చేశారని అరోపించారు. డైరెక్టర్ ఎన్నికల్లో ఓటర్ లిస్ట్ మేనిప్యులేషన్ జరిగిందని అరోపించారు. పోలీసు కంప్లెంట్లతో డైరెక్టరు ఎన్నికలు నిలిచిపోయాయని జగత్‌విఖ్యాత్‌రెడ్డి వెల్లడించారు. ఎస్వీజగన్‌మోహన్‌రెడ్డి కోఅప్షన్ పేరుతో కొత్త డ్రామా మొదలుపెట్టారని మండిపడ్డారు.మ్యాక్ చట్టం ప్రకారము కోఅప్షన్ సభ్యుడు చైర్మన్ కాలేదని విషయం స్పష్టము చేశారు. మ్యాక్ చట్టన తమకు బాగా తెలుసుని 25ఏళ్ల పాలనలో ఏ నాడు విజయా పాల డైరీలోకాంట్రవర్సీ లు లేదవని అన్నారు. విజయా పాలడైరీ అక్రమాలను సియం, మంత్రులు అచ్చమనయుడు లోకేష్‌బాబు, ఫైనాన్సు మంత్రి కేశవ్‌కు పిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతము ఎంక్వరీ కమిటి నడుస్తోందన్న సమాచారము వీరి చిట్టా మొత్తం తీసుకున్నామని త్వరలో వీరిని కోర్టు ముందు నిలబెడతామని అన్నారు. ఫేక్ టర్నోవర్లు ఫేక్ ఎస్టిలతో లోర్లు కొట్టేస్తున్నారని జగత్ అరోపించారు. ప్రసిడెంట్ పదవి చేపట్టేముందు లేని తప్పులు జగన్‌కు ఇప్పుడు వందల కోట్ల అప్పులు ఎలా వచ్చాయని అరోపించారు. బట్టర్ల పేరుతో స్కాంలుడబ్బులు జేబుల్లోవెళ్లతున్నాయని అరోపించారు. కార్మికులు రైతులు కూడా డైయిరీలో జరగుతున్న స్కాంలపై మంత్రులకు పిర్యాదులు చేస్తున్నారనివెల్లడి చేశారు. తాను కోటి 20లక్షల లోన్‌లు చెల్లించలేదనే వాటిని జగత్ విఖ్యాత్ ఖండించారు. జగత్ పాలడైరీ 2017 సంవత్సరము లోనే మూతవేశామని భూమా చెప్పారు. నిజంగా డైయిరీలో నా పేరుపై లోన్ ఉంటే 2019,2024 లో ఎందుకు చర్యలు లేవని ప్రభుత్వం మారిన తర్వాతే కొత్త అరోపనలు చేస్తున్నారని అరోపించారు. నా పేరు(భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి) మీద లోన్ తీసుకున్నట్లు మీ వద్ద అదారాలు ఉంటే బయటకు తీసుకురావాలని జగత్ విక్యాత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఐదేళ్ల పట్టే ఎంక్వీయిరీ ఎంటని నిలదీశారు. ఈ వ్యవహారంలో నిజాలన్నీ త్వరలో బయటపడతాయని స్పష్టము చేశారు.

## మాలధారణం.. నియమాల తోరణం..!

(మొదటి పేజీ తరువాయి ) : 41 రోజుల కాలం..కొందరు స్వాములు 108 రోజుల దీక్ష కూడా ఆచరిస్తారు. మొదటి సారి మాల స్వీకరించిన స్వామిని కన్నె, స్వామి అని పిలుస్తారు. మల్లికార్జున స్వామికి కన్నె స్వామి అంటే ఎంతో ప్రీతి అందుకే ప్రతి పూజా కార్యక్రమంలో కన్నెస్వామికి ప్రాధాన్యం కల్పిస్తారు. స్వామితో కలిసి పెడతుళ్లు బడతారు. రెండో ఏడాది మా ధరిస్తే కత్తిస్వామి, మూడో ఏడాది గంటస్వామి, నాల్గవ ఏడాది గడ స్వామి, ఐదో ఏడాది పేరుస్వామి. ఆరో ఏడాది గురుస్వామిగా పిలుస్తారు.

**మాలధారణతో ప్రయోజనాలు.. భవాని శంకర్**

ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం చల్లని నీటితో స్నానం చేయడం వల్ల శరీరంలో శక్తి, ఏకాగ్రత పెరుగుతుంది. శిర స్నానంతో రక్తపోటు తగ్గి మంచి ఆరోగ్యం చేకూరుతుంది. శీతాకాలం స్వాములు గోధుమ రంగు వస్త్రాలను ధరిస్తారు. ఈ వస్త్రాలు వెచ్చదనాన్ని ఇస్తాయి. చలికాలంలో ఇవి శరీరానికి ఉపకరిస్తాయి. స్వాములు ఏలాంటి ప్రభావానికి లోనుకాకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని గురుస్వాములు అంటున్నారు. నుదుటన చందనం, విభూది, కుంకుమ పెట్టడం వల్ల చల్లధనంతో పాటు మానసిక ప్రశాంతత కల్గుతుంది. కాళ్లకు చెప్పులు లేకపోవడం వల్ల నడిచేటప్పుడు చిన్నచిన్న రాళ్లు తగిలి రక్త ప్రసరణ బాగా అవుతుంది. శాఖాహారంతో ఆరోగ్యకరంగా ఉండడంతో పాటు మంచి దినచర్య అలవడుతుంది.

**22 సార్లు మాలధారణ..నరసింహ స్వామి**

అయ్యప్ప, శివ దీక్ష చేపట్టే ఆవకాశం రావడం నా అదృష్టం ఇప్పటి వరకు 22 సార్లు శివ దీక్ష మాలధారణ చేసి శబరిమలై అయ్యప్ప, శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్నాను. దీక్ష చేపటిన చాలా మంది స్వాములకు డబుల్ నంది ఆశ్రమంలో సేవ చేయడం జరిగింది. ప్రతి ఏటా దీక్షను చేపట్టి స్వామిని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతం.

## విద్య, గ్రామ, సమాజ అభివృద్ధికి డాక్టర్ శివ శంకర్ రెడ్డి కృషి అభినందనీయం



**వెలుగోడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణ ప్రథమ ఎంబిబిఎస్ వైద్యులు, సీతా ఫీలింగ్ సెంటర్ యజమాని , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ శివ శంకర్ రెడ్డి గ్రామ, విద్య, సమాజ అభివృద్ధి కోసం చేసిన కృషి అభినందనీయం. జనవరి 23వ తేదీ ఆయన అనారోగ్యంతో కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పట్టణానికి చెందిన డాక్టర్ శివ శంకర్ రెడ్డి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో ఎంబిబిఎస్ పూర్తిచేసి, జమ్మలమడుగు మిషన్ వైద్యశాలలో కొంతకాలం వైద్య సేవలు అందించారు. అక్కడినుండి వెలుగోడు పట్టణంలో సొంత వైద్యశాల ఏర్పాటుచేసి మండల ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఆయన వైద్యుడిగా పట్టణ ప్రజలకు సేవలు అందిస్తూనే వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం, ప్రహరీ గోడ నిర్మాణం, క్లాస్ రూముల నిర్మాణం కోసం తన వంతు కృషి చేశారు. వెలుగోడు పట్టణంలో మోక్ష దామం (హిందూ స్మశాన వాటిక) ఏర్పాటుకు మాజీ సర్పంచ్ అల్లే తిరుపాల్ రెడ్డి, టీచర్ స్వామి రెడ్డి, ముక్క మల్ల భాస్కర్ రెడ్డి మరి కొంతమంది గ్రామ పెద్దలతో కలిసి ఉమ్మడి కర్నూలు జిల్లాలో వెలుగోడు మోక్షధామాన్ని అన్ని వసతులతో గార్డెన్ ను మరిపించేలా ప్రథమ స్థానంలో నిలిపేలా వారు చేసిన కృషి హర్షనీయం. ఆయన సుమారు 50 సంవత్సరాల క్రితం(ఫేస్ మేకర్) గుండె కృత్రిమ యంత్రం సహాయంతో ఆరోగ్యంగా జీవనం సాగించే వారు. డాక్టర్ శివ శంకర్ రెడ్డి దేశంలోనే 50 సంవత్సరాల పాటు ఫేస్ మేకర్ ( గుండె కృత్రిమ యంత్రంతో )ఆరోగ్యంగా జీవనం గడిపిన వ్యక్తిగా పేరు పొందారు. ఆయనకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె శ్రీలత మూడు సంవత్సరాల క్రితం మృతిచెందడం జరిగింది. రెండవ కుమార్తె హరిణి వైద్యాలుగా అమెరికాలో స్థిరపడ్డారు. మూడవ కుమార్తె శైలజ వైద్యరాలుగా కరీంనగర్ పట్టణంలో సేవలందిస్తున్నారు. కుమారుడు రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ పదవికి రాజీనామా చేసి ప్రైవేట్ కంపెనీ స్థాపించి కొంతమందికి ఉపాధి కల్పించారు. కోడలు స్త్రీ వ్యాధి నిపుణులుగా సేవలందిస్తున్నారు. ఆయన సతీమణి సీతా మహాలక్ష్మమ్మ వెలుగోడు మండల ఎంపీపీగా మండల అభివృద్ధి కోసం, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తన వంతు కృషి కృషి చేశారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు సీతమ్మ పరీక్షల పేరిట పరీక్షలు నిర్వహించి విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీశారు. అదే సమయంలో ఆయా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల బోధన తీరు మార్పు తీసుకొచ్చి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేలా విద్యా విధానాన్ని తీర్చిదిద్దారు. వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి మరియు ఏడవ తరగతి పరీక్షా ఫలితాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రకటించి విద్యార్థులకు అందించేవారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులు శ్రీలత, హరిణి, శైలజ లు కూడా పూర్వ విద్యార్థుల సంఘానికి సహాయ సహకారాలు అందించడం విశేషం.ఇక భార్యాభర్తలు ఆధ్యాత్మికంగా హిందూ దేవాలయాల అభివృద్ధికి ముందుండి సహకారం అందించారు. ఆయన మృతి హిందూ సమాజానికి తీరని లోటు. ఆయన పెద్ద కర్మను ఆయన స్వగృహంలో ఫిబ్రవరి 2వ తేదీ సోమవారం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు కుమారుడు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని తమ తండ్రి అభిమానులు, బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన ఆత్మకు శాంతి చేకూరేలా ప్రార్థించాలని ఆయన కోరారు.

## ఇస్కాల గ్రామంలో పోలీసుల కార్డెన్‌సెర్చ్

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ



**పాములపాడు, ఫి బ్రవరి 1, ప్రభాతవార్త:** పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో ఆదివారం ఉదయం ఎస్ఐ తిరుపాలు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత ఇళ్లల్లో, నేర చరిత్ర ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు,చింతకుంట్ల బాలయ్య వద్ద నుండి 25 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో 15 బాటిళ్లు, 90 ఎంఎల్, 10 బాటిళ్లు 180 ఎంఎల్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ యేసయ్య, హెడ్‌కానిస్టేబుల్ రమణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన సి.ఐ



**కోడుమూరు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక మన ఊరు .. మన జాతర సంబంధించిన క్రీడా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలను ఆదివారం కోడుమూరు సి.ఐ తబ్రేజ్ ప్రారంభించారు. మూడు రోజుల పాటు సాగే ఈ క్రీడా పోటీలల్లో ముందుగా ప్రారంభించే స్పీడ్ సైకిల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ఆయా గ్రామాలకు చెందిన మొత్తం 42 మంది పోటీ దారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన పోటీలల్లో విజేతలుగా అవినాష్ (చనుగొండ్ల),కోడుమూరుకు చెందిన జాన్‌మోషన్,రాజేంద్రలు గెలుపొందారు. అదే విధంగా స్థానిక ధీక్షా ఇంగ్లీష్ పాఠశాలల్లో జరిగిన చెస్ పోటీలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రెండు విభాగాలుగా నిర్వహించిన పోటీలకు ఆయా గ్రామాలకు చెందిన 116 మంది పోటీ దారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా స్థానిక పశువైద్య అధికారి రామసుబ్బారెడ్డి హజరవ్వగా పాఠశాల డైరెక్టర్ రవిప్రకాష్ పోటీలను ప్రారంభించారు. మధ్యాహ్నం జిల్లా స్థాయి కబాడీ పోటీలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పోటీ లను కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్నమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్యలు ప్రారంభించారు. కోడుమూరు ఎస్.ఐ డి.వై స్వామి,క్రీడాకమిటిసభ్యులు నర్రా నాగేశ్వర రావు, లాయర్ ప్రభాకర్,డాక్టర్ షాకీర్, బలరామ్, ఠాగూర్ క్రిష్ణ, ఏకాంబరం, లింగం బాలక్రిష్ణయ్య, లింగం పెద్ద లక్ష్మయ్య,దయాకర్, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీపుట్టా పెద్దమ్మ బోనాల జాతర



**బేతంచెర్ల, ఫి బ్రవరి 1, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని బనగానపల్లె రహదారిలో వెలసిన శ్రీపుట్టా పెద్దమ్మ బోనాల జాతర ఆదివారం వైభవంగా జరిగింది. మాఘపౌర్ణమి సందర్భంగా శనివారం అర్ధరాత్రి నుండి భక్తులు అమ్మవారికి బోనాలను వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ అమ్మవారి క్షేత్రాన్ని చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు పూజలు నిర్వహించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో క్షేత్రపరిసరాలన్ని జనసంద్రంగా మారాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. అమ్మవారిని పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

## దేవుని యెడల ఆధ్యాత్మికత శక్తి చాలా అవసరం

- రెవరెండ్ ఆస్టర్ తిమోతి



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** మానవ జీవితం నేటి సమాజంలో ముందుకు సాగాలంటే దేవుని యెడల విశ్వాసం, భయం, భక్తి చాలా అవసరమని పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీలో ఉన్న సీయోను మందిరం పాస్టర్ రెవరెండ్ తిమోతి పేర్కొన్నారు. ఆదివారం సువార్త పరిచయ్య నిమిత్తం ప్రధాన రోడ్లలో దేవుని వాక్కు ప్రచార సాధనం ద్వారా సంఘస్తులతో పాటు దేవుని వాక్యము ప్రచారం చేశారు. దేవుని ఆజ్ఞలను అనుసరించి పాటించినప్పుడే మానవజన్మ సార్థకం అవుతుందన్నారు. పాపవిముక్తి కోసం క్రీస్తు ప్రభువు ప్రపంచ మానవాళి నిమిత్తం సిలువలో బలియాగం చెందాడన్న విషయాన్ని గుర్తు చేశారు. మానవ జీవితానికి ప్రార్థన శక్తి చాలా అవసరమన్నారు. మానవ జీవితం పాపంలో పడకుండా దేవుని యెడల ఆధ్యాత్మికత శక్తి కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దేవుని ఆజ్ఞలను తప్పకుండా పాటించినప్పుడు దానికి ప్రతిఫలం దేవుడు తప్పక ప్రసాదిస్తాడన్న విషయాన్ని గుర్తు చేశారు. పాపాంధకారమైన మానవ జీవితం పరలోక రాజ్యానికి వారసులుగా మార్పు చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీయోను మందిర సంఘస్తులు పాల్గొన్నారు.

## మరాఠీవాడి వీధిలో మడివాల మాచయ్య జయంతోత్సవం



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** పట్టణంలోని మరాఠీవాడి వీధిలో మడివాల మాచయ్య జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షుడు బి.దేవా, రాష్ట్ర రజకుల కార్పొరేషనన చైర్మన్ సావిత్రిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడివాల మాచయ్య అనే యోగి గొప్ప బసవేశ్వర భక్తుడు అని, ఆయన కర్నాటక రాష్ట్రంలోని బీజాపూర్లఓ ఇప్రహాఅల్లిలో జన్మించాడన్నారు. దైవారాధనలో నిత్యం భక్తి భావనతో ఉంటూ శివధ్యానం చేస్తూ మండవాల కులస్థులందరినీ కూడా మంచి మార్గంలో నడిపించిన దైవభక్తుడు అని చెప్పారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణ వైస్ ప్రెసిడెంట్ ఉప్పర నారాయణ, ప్రధాన కార్యదర్శి మల్లెల తాయన్న, టౌన్ కార్యదర్శి వీరాంజి, బీసీ సెల్ అధ్యక్షుడు చిన్న వీరప్ప, మండల సెక్రటరీ బైచిగేరి ఉరుకుంద, రజక సంఘం పట్టణాధ్యక్షులు సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నాగప్ప, పెద్ద రామన్న, నాగరాజు, ఎర్రిస్వామి, వెంకటేష్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు సరైనవి కావు

- ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే స్థాయి అంబటికి లేదు
- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ



**దేవనకొండ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమైనవని, బాధ్యతారాహిత్యమైనవని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే స్థాయి అంబటి రాంబాబుకు లేదన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిని అసభ్య పదజాలంతో దూషించడం, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, ఆ హద్దులు దాటితే ప్రజలు సహించరన్నారు. అంబటి రాంబాబు వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యక్తిత్వాన్ని కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన




**గడివేముల, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** మండలంలోని దుర్వేసి గ్రామంలో ఆదివారంనాడు శ్రీ గురుసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో పాఠశాల కరస్పాండెంట్ ఏరాసు నాగప్రతాప్‌రెడ్డి సతీమణి ఏరాసు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో వారి కుమార్తె కీ.శే.ఏరాసు సుస్మితారెడ్డి జ్ఞాపకార్థంగా ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఏరాసు నాగప్రతాప్‌రెడ్డి తెలితపరు. ఈ ఉచిత వైద్యశిబిరానికి నంద్యాల జిల్లాకు చెందిన సునీత న్యూరో కేర్‌కు చెందిన వైద్యాధికారి, న్యూరాలజిస్ట్ వైద్యాధికారి సునీత, విజయ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గురు సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నాగప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నా కుమార్తె కీ.శే. ఏరాసు సుస్మితారెడ్డి జ్ఞాపకార్థంగా మా పాఠశాలలో తిరుపాడు, కొరటమద్ది, దుర్వేసి, గోరకల్లు, కొట్టాల తదితర గ్రామాలకు చెందిన ప్రజలకు మెదడు, వెన్నుపూస, నరముల బలహీనత, కండరాల బలహీనత, పక్షవాతం, మూర్ఛవ్యాధి, చక్కర వ్యాధి, మైగ్రేన్ తలనొప్పి, నరాలకు సంబంంఇంచిన వ్యాధులను ఉచితంగా చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ వైద్యశిబిరంలో దాదాపు 200 మంది ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారన్నారు. అనంతరం వైద్యాధికారి సునీత మాట్లాడుతూ ఈ శిబిరానికి వచ్చిన ప్రతిఒక్కరూ తమ వైద్య పరీక్షల్లో చికిత్స నిర్వహించుకున్న వారు తప్పకుండా మందులను వాడాలన్నారు. అనంతరం బీపీ, చక్కెర వ్యాధి కలవారు తప్పకుండా బీపీ మాత్ర, షుగర్ మాత్ర తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పక్షవాతం, కిడ్నీ చెడిపోయే సమస్యలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏరాసు వెంకటకృష్ణారెడ్డి, వెంకటరత్నమ్మ, హైమావతి, రమణారెడ్డి, మమత, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాఉలు, వైద్య సిబ్బంది, మెడికల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పాదయాత్రగా మంత్రాలయం చేరుకున్న కర్ణాటక భక్తులు



**మంత్రాలయం, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు ఆదివారం పాదయాత్రగా చేరున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా సింధనూర్ తాలూకాలోని తెక్కలకోటకు చెందిన శ్రీ గురు రాఘవేంద్రస్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 700 మంది భక్తులు శుక్రవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి 120 కి.మీ. దూరం నుంచి మహిళలు, చిన్నారులు కలిసి పాదయాత్ర చేపట్టారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు మంత్రాలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పుట్టస్వామి మాట్లాడూత గత 17 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా పాదయాత్ర చేస్తూ మంత్రాలయంకు వస్తున్నట్లు తెలిపారు. గ్రామదేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని హారతులు స్వీకరించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆశీస్సులు పొందారు.

## నేడే రాయలసీమ స్థాయి అండర్-19 కబడ్డీ పోటీలు



**మద్దికెర, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** శ్రీ మద్దమాంబదేవి తిరుణాల సందర్భంగా మద్దికేర ఆపద్బాంధవ సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9 గంటలకు స్థానిక ఫ్రెండ్స్ విద్యానికేతన్ స్కూల్‌లో రాయలసీమ స్థాయి అండర్-19 కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు చొక్కా సునీల్‌కుమార్ తెలిపారు. ఇందులో దాతలు మొదటి బహుమతి చంద్రశేఖర్‌గౌడ్ రూ.15 వేలు, రెండో బహుమతి ఎంపీపీ అనిత యాదవ్, డీఎస్‌లు రూ.10 వేలు, మూడో బహుమతి సర్పంచ్ బండారు సుహాసిని ఇవ్వనున్నట్లు తెలిపారు.

## మంత్రాలయంలో వైభవంగా మడివాలు మాచిదేవ జయంతి వేడుకలు

- రజకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం- వై.సీతారామిరెడ్డి - మడివాల మాచిదేవ దేవాలయం నిర్మాణానికి తమవంతు సహకరిస్తాం - వేడుకలకు హాజరైన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై.సీతారామిరెడ్డి, వైఎస్సార్సీపీ నేత వై.ధరణీధర్‌రెడ్డి



**మంత్రాలయం, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** మంత్రాలయంలో మడివాల మాచిదేవ జయంతి వేడుకలను రజకులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనక భాగంలోని దేవాలయంలో వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై.సీతారామిరెడ్డి, వైఎస్సార్సీపీ నేత వై.ధరణీధర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి రజకులు పెద్ద ఎత్తున డ్రమ్స్ దరవుల మధ్య బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం మడివాల మాచిదేవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రజకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అంతేగాకుండా వారి దేవాలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మడివాల మాచిదేవ ఊరేగింపు రథాన్ని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై.సీతారామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి.భీమారెడ్డి, ఇన్‌చార్జి సి.వి.విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, రిటైర్డ్ తహసీల్దార్ వర్మ, సోమిరెడ్డి, వీకేసీ రఘు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డులో వాడింది నెయ్యే కాదు..



**తుగ్గలి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త ;** వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడినది నెయ్యే కాదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) స్పష్టంచేసిందని టిడిపి పార్టీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి, కర్నూలు ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. ఆదివారం ఆయన తన స్వగృహమునందు విలేకరులతో మాట్లాడుతూ తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్యి ఘటనపై సిట్ విచారణలో లడ్డులో నెయ్యే కాదు పామాయిల్, కెమికల్ కలిపిన ద్రవాన్ని లడ్డూ ప్రసాదంలో వాడడం జరిగిందని సిట్ స్పష్టం చేసిందన్నారు. గత ప్రభుత్వం శ్రీవారి లడ్డు తయారీలో చేసిన తప్పును సిట్ అధికారులు ఎదుట దొరికిపోయి బుకాయిస్తోందని మండిపడ్డారు. లడ్డు తయారీలో మహా పాపం చేసి, తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వంపై ఎదురు దాడి చేయడం చాలా దుర్మార్గమన్నారు . గత ప్రభుత్వ పెద్దలు, నెయ్యి సరఫరాదారులు కుమ్మక్కై ప్రణాళిక ప్రకారం కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని అన్నారు. లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడి వైసిపి నాయకులు తిరుమలలో మహా పాపం చేశారని, శ్రీ వెంకటేశ్వర స్వామి తో పెట్టుకుంటే ఈ జన్మలోనే అనుభవిస్తారని అన్నారు. సర్పంచ్ రవి ప్రసాద్ సీనియర్ నాయకుడు అల్లా బకాష్, కొత్తూరు శ్రీరాములు హయాద్ బాషా పాల్గొన్నారు.

## 3వ తేదీ నుండి శ్రీశ్రీ దస్తగిరి స్వామి 270 ఉరుసు ఉత్సవాలు



**ఆస్పరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుగుంద గ్రామంలో కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లు తున్న శ్రీశ్రీదస్తగిరి స్వామి 270 వ ఉరుసు ఉత్సవాలు ఈ నెల 3వ తేదీనుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు నర్సిరెడ్డి, కృష్ణమూర్తి, చిన్నాయప్ప, రామకృష్ణారెడ్డి, వెంకటరామయ్య, స్వాముల వారి మునిమనవళ్లు మున్‌తాన్ పీరాసాహెబ్, షా శంసుద్దీన్ సాహెబ్, దాదా పీరుసాహెబ్, హఫీజ్ రహంతుల్లా, రరోషన్ పీరాసాహెబ్, షంసుద్దీన్‌సాహెబ్, రోషన్ పీరాసాహెబ్‌చ, మాసుపీరాసాహెబ్, తెలిపారు. ఆదివారం ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కులమతాలకు అతీతంగా జరిగే శ్రీశ్రీ దస్తగిరిస్వామి ఉరుసు ఉత్సవ వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 3న గంగధం రోజు రాత్రి స్వామివారి వంశీకుల ఇంటి నుండి అశ్వంపై గంధం తీసుకొచ్చి గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో దర్గాకు చేరుకుంటుంది. 4న ఉరుసు రోజు వేకువజామున గ్రామ పెద్దలు, భక్తుల సమావేశంలో భక్తి శ్రద్ధలతో అశ్వంను గ్రామంలో వైభవంగా సవారి నిర్వహిస్తారన్నారు. 5న జియారత్ రోజు హజారత్ దస్తగిరి స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. గత కొన్నేళ్లుగా మా గ్రామం నందు దస్తగిరి స్వామి ఉరుసును అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాలకు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగణ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకుంటారన్నారు. వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆస్పరి సి.ఐ. గంగాధర్ ఆధ్వర్యంలో భంధోబస్తు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉరుసు ఉస్తవాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపిటిసిలు వీణారెడ్డి, లక్ష్మీదేవి తెలిపారు.



# అంబటి రాంబాబు పై ఆదోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు పై ఫిర్యాదు**



**ఆదోని క్రైమ్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్యకరమైన, అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదోనిలో తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా గర్జించారు. ఆదోని మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ శ్రీమీనాక్షినాయుడు ఆదేశాలతో ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో అధికారికంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ఉమాపతి నాయుడు గారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్న మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విషప్రచారం చేయడం అంబటి రాంబాబు అహంకారానికి నిదర్శనం. పవిత్రమైన తిరుమల లడ్డు కల్తీ అంశంపై సమాధానం చెప్పలేక, తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు సీఎం పై, వారి కుటుంబ సభ్యుల పై నీచ వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం. ఇలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుఆదోని టౌన్ టీడీపీ అధ్యక్షుడు తిమ్మప్ప, , మండల అధ్యక్షుడు శివప్ప, మారుతి నాయుడు , రంగస్వామి నాయుడు ,కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్లు రంగన్న, బసవరాజు, బాబు నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి రంగన్న, 1వ వార్డ్ వెంకటేష్, కర్నూల్ పార్లమెంట్ టీడీపీ స్పోర్ట్స్ పర్సన్ అంజనమ్మ, పార్లమెంట్ పార్టీ కార్యదర్శి వీరేష్, మమ్మద్, జయరాం, లక్ష్మీనారాయణ, వీరారెడ్డి, అయ్యన్న, ఎక్స్ కౌన్సిలర్ బాలాజీ, సుబ్బు, వెంకన్న, నాగేందర్ రెడ్డి, తిరుమలేష్, శివ తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా మరోవైపు బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి వైకాపా నాయకుడు అంబటి రాంబాబు పై ప్రజాస్వామ్యాన్ని విలువను నాశనం చేసే విధంగా వ్యాఖ్యలు ఉన్నాయి, వాక్ స్వసంత్రం రాజ్యాంగబద్ధంగా ఉండాలి మరోవైపు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రప్పా రప్పా అంటాడు అధికారంలోకొస్తే కోడ్లను మేకలను కోసినట్టు కోస్తామని తెలుపుతాడు ఇటువంటి వారిపై చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎమ్మెల్యే ఆదేశాల తో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి ఆదోని టూ టౌన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అధూరి విజయ్ కృష్ణ, నాగరాజు, మాధవి, రత్నా భాయ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో పార్వేట ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు



**ఆళ్లగడ , ఫి బ్రవరి 1, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని పలు విధుల్లో అహోబిలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి పార్వేట పల్లకి పర్యటన కొనసాగుతుంది. ఆదివారం స్థానిక సత్రం వీధి అమ్మవారిశాల వీధి ఆంజనేయసా ్వమి గుడి తెలుపు తదితర వీధుల్లో శ్రీలక్ష్మీనరసింహాస్వామి ప్రహ్లాద వరదస్వాముల వారి పార్వేట ఉత్స వాల్లో భక్తులు పూజలమాలలు, పండ్లు, టెంకాయలు, కర్పూరం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డా.వెంకటసుబ్బారెడ్డి తోట తెలుపు వద్ద, డాక్టర్ సారేరెడ్డి నరసింహారెడ్డి ఆయన కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకునా ్నరు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి స్వామివారి ఆశీస్సు లు అందించారు. భక్తులకు డా.వెంకటసుబ్బారెడ్డి తెలుపువద్ద ఆయన కుటుంబ సభ్యులు అన్నప్రసాదాలు పంపిణి చేశారు. శ్రీలక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్స వాలతో ఆళ్లగడ్డలో అధ్యాత్మిక వాతావారణం కొనసాగుతుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో మరణాలు కలిగించి భయబ్రాంతులకు గురిచేసిన స్క్రబ్‌టైఫస్

**- వెల్దుర్తి సిహెచ్‌సిలో స్క్రబ్‌టైఫస్ వ్యాధితో చేరిన బాధితుడు... - 7 రోజులపాటు వైద్యచికిత్స లు అందించిన వైద్యులు.. - కోలుకున్న బోయినపల్లి రంగస్వామి...భయపడవద్దంటున్న వైద్యులు...**

**వెల్దుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**





ఏపి, తెలంగాణ రాష్ట్రాల్లో మరణాలు కలిగించి ప్రజలను భయబ్రాంతులకు గురిచేసిన స్క్రబ్‌టైఫస్ వ్యాధితో కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం ఎస్.బోయినపల్లి గ్రామ వాసి రంగస్వామి వారం క్రితం వెల్దుర్తి సిహెచ్‌సిలో చేరాడు. అతనిని క్షుణ్ణంగా పరిశీలించిన సివిల్ అసిస్టెంట్ సర్జన్, డాక్టర్.ఏ.సోమశంకర వర ప్రసాద్ సిహెచ్‌సి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించారు. అతడిని అడ్మిషన్ చేసుకొని 6 రోజుల పాటు నిరంతరాయంగా వైద్యచికిత్స లు అందించి అతని వీపు వెనుక భాగంలో ఉన్న పుండును నయం చేసి నిన్నటి దినం శనివారం డిశ్చార్జ్ చేశారు. ఈ విషయంపై డాక్టర్.సోమశంకరవరప్రసాద్ మాట్లాడుతూ ఈ వ్యాధి సోకిన వారికి జ్వరం, తీవ్రమైన తలనొప్పి, వెనుక వీపు భాగంలో పుండు రావడం ముఖ్యలక్షణం అన్నారు. ఆ పుండులో పురుగు ఉంటుందన్నారు. ఈ స్క్రబ్‌టైఫస్ వ్యాధితో భయపడాల్సిన అవసరం లేదని, లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వచ్చి చూపించుకోవాలని సూచించారు. సరైన సమయంలో వచ్చి వైద్యచికిత్స లు పొందితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు.

## ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి అంబటికి లేదు

**- తెలుగు యువత మండలాధ్యక్షులు బకాడి వీరేష్**



**హొళగుంద, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమైనవని, బాధ్యతారాహిత్యమైనవని తెలుగు యువత మండలాధ్యక్షులు బకాడి వీరేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి అంబటి రాంబాబుకు లేదన్నారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించారు. ప్రజల చేత ఎన్నుకోబడి ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై అసభ్య పదజాలంతో దూషించడం ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమన్నారు. రాజకీయాల్లో విమర్శలు పాలన, విధానాలపై ఉండాలే గానీ వ్యక్తిగత దూషణలుగా మారకూడదన్నారు. ఇలాంటి దిగజారిన వ్యాఖ్యలను ప్రజలు ఎప్పటికీ సహించరన్నారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలందించిన చంద్రబాబునాయుడు ప్రతిష్టను కించపరిచే ప్రయత్నాలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి ప్రథమబహుమతిని దక్కించుకున్న కాంతారెడ్డి మైన్స్

**- ఐబిఎం అధికారులతో అవార్డు అందుకున్న మైన్స్ లీజుదారుడు సుధీర్‌రెడ్డి**



**వెల్దుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** గనుల నిర్వహాణలో ఉత్తమ ప్రమాణాలు పాటించిన కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం ఎస్.బోయినపల్లి గ్రామ సమీపంలోని కాంతారెడ్డి ఐరన్‌ఓర్ మైన్స్ కు 2025-26 సంవత్స రానికి సంబంధించి రాష్ట్ర స్థాయి ప్రథమబహుమతి దక్కింది. విజయవాడలోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో నిర్వహించిన మైన్స్ ఎన్విరాన్‌మెంట్ అండ్ మినరల్ కన్స ర్వేషన్ వీక్ రాష్ట్రస్థాయి ముగింపు ఉత్స వాల్లో ఈ అవార్డును ఐబిఎం అధికారులు ఆదివారం ప్రధానం చేశారు. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబిఎం) విజయవాడ డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్‌మైన్స్ దర్శన్ దీప్ భరధ్వాజ్ చేతుల మీదుగా కాంతారెడ్డి మైన్స్ అవార్డును కాంతారెడ్డి తరపున లీజుదారుడు సుధీర్‌రెడ్డికి అందజేశారు. గత ఏడాది డిసెంబర్ 8 నుంచి 13 వరకు జరిగిన గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ వారోత్స వాల్లో ఐబిఎం బృందం పరిశీలనలో అన్ని నిబంధనల మేరకు కాంతారెడ్డి మైన్స్ లో పర్యావరణ పరిరక్షణ, ఖనిజ సంరక్షణ జరుగుతుందని గుర్తించారు. ఈ అవార్డు రావడం పట్ల కాంతారెడ్డి మైన్స్ నిరా ్వహకులు నర్సింగ్ కాంతారెడ్డి మాట్లాడుతూని బంధనల మేరకు మైనింగ్ జరపడం తన బాధ్యత అన్నారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింతగా పెంచిందన్నారు.

## టిఎమ్ రమేష్ మాదిగను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి..



**తుగ్గలి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** దళిత జాతీయ ముద్దుబిడ్డ, ఉద్యమమే ఊపిరిగా దళితుల హక్కుల సాధన కోసం పోరాడిన ఉద్యమ బాటసారి టీఎం రమేష్ మాదిగను హత్య చేసిన కిరాయి హంతకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు దాసరి సువర్ణ రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసిరిపాటి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బొందిమడుగుల గ్రామంలో అగ్రకులాల చేత హత్య చేయబడిన టీఎం రమేష్ మాదిగ పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో అడుగడుగునా దళితులు కుల వివక్షత అంటరానితనం అణిచివేతకు గురి అవుతున్న దళితుల ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్న ఉద్యమ గొంతు టీఎం రమేష్ మాదిగను హత్య చేయడం చాలా దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో దళితులకు రక్షణ కల్పించడంలో కుటమి ప్రభుత్వం పూర్తిగా కరువైందన్నారు. ఒక బాధిత మహిళకు టియం రమేష్ మాదిగ న్యాయం చేస్తే దానిని జీర్ణించుకోలేని అగ్రకులాలకు చెందిన 11 మంది వ్యక్తులు పది రోజులు ముందుగానే పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకుని వాకింగ్ కు వెళ్లిన అతని పై ట్రాక్టర్ తో ఢీ కొట్టి, మారునాయుధాలతో హత్య చేయడం జరిగిందన్నారు. ఈ హత్య వెనుక రాజకీయ కుట్ర ఉందనే అనుమానం కలుగుతుందన్నారు. ఈ హత్యకు పావులు కలిపిన వారిని బయటకు తీసి కఠినంగా శిక్షించాలన్నారు. అట్రాసిటీ చట్టాన్ని నీరుగారుస్తున్న పత్తికొండ డిఎస్పీ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి దళితులకు రక్షణ కల్పించాలన్నారు. హత్యకు గురి అయిన టీఎం రమేష్ మాదిగ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు చందోలి తిరుపాల్, సుభాష్, రామకొండ వెంకటేశ్వర్లు, శ్రీరాములు, పులికొండ, కొత్తూరు అంజి, జానయ్య, రామాంజనేయులు, మల్లికార్జు న, ప్రతాప్ తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి - కేసు నమోదు

**బేతంచెర్ల. ఫిబ్రవరి 1, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదివారం ఎరుకలి చిన్నసుబ్బన్న (76) వృద్ధుడు మృతిచెందినట్లు కుమారుడు నాగశేషన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు ఆదివారం తెలిపారు. వివరాల మేరకు నాగశేషన్న, మృతుడు సుబ్బన్న ఆటోలో వెళ్తుండగా వరిగడ్డ ట్రాక్టర్ రోడ్డుపై నిర్లక్ష్యంగా అపి ఉండడంతో ప్రమాదం జరిగిన సుబ్బన్న మృతిచెందిన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## రవ్వలకొండ క్షేత్రంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**బనగానపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** పట్టణ శివారులో ఉన్న రవ్వలకొండ పై ఏర్పాటు చేసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను వీరబ్రహ్మేంద్రస్వామి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు, గుండ్లసింగవరం సర్పంచ్ కాటసాని రమకాంతారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నడయాడి, కాలజ్ఞానం రాసిన పవిత్ర స్థలంగా ప్రసిద్ధికెక్కిన బనగానపల్లె రవ్వలకొండ క్షేత్రానికి వచ్చే భక్తులకు ఉచితంగా క్యాలెండర్ అందచేయాలని ఉద్దేశ్యంతో ప్రతి ఏటా క్యాలెండర్ ముద్రిస్తున్నామని కాటసాని రమాకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎస్టీ నాగరాజు వర్మ, ఎస్వీ చైతన్య కరెస్పాండెంట్ వెంకటేశ్వర్లు, రాయల్ కూల్ డ్రింక్ అధినేత సుబ్బరాయుడు, వెంకటరామిరెడ్డి, సందీప్ భక్తులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ రాజకీయ విమర్శల హద్దులు దాటి వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రభుత్వ విధానాలపై మాట్లాడే ధైర్యం లేకపోవడమే వైసీపీ నేతల బూతుల రాజకీయానికి కారణమని విమర్శించారు. తిరుమల నెయ్యిలో కల్తీ జరిగిన విషయం వాస్తవమని, ఈ తప్పును కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది తిరుమల పవిత్రతకు సంబంధించిన సున్నితమైన అంశమని, తప్పు చేసినవారు స్వామివారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తెలుగుదేశం పార్టీ తరఫున కఠినంగా స్పందిస్తామని షేక్ వహీద్ హుస్సేన్ హెచ్చరించారు.

## మహిళలకు చట్టాల పై అవగాహన సదస్సు

**: రూరల్ సీఐ నల్లప్ప..**



**ఆదోని క్రైమ్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ఆదోని వై పి ఆర్ కాలనీ ప్రజలకు నూతన క్రిమినల్ చట్టాల పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆదోని రూరల్ సీఐ నాలప్ప , పాల్గొని ఇటీవల అమల్లోకి వచ్చిన నూతన క్రిమినల్ చట్టాల్లోని ముఖ్యమైన మార్పులను ప్రజలకు సులభమైన రీతిలో వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రజల హక్కులు, బాధ్యతలు, చట్టాల ఉల్లంఘన జరిగితే ఎదురయ్యే పరిణామాల గురించి అవగాహన కల్పించారు. చట్టాలను తెలుసుకుని, వాటిని కచ్చితంగా పాటిస్తూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ప్రజలలో చట్టపరమైన అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్న మహిళలు అభిప్రాయపడ్డారు. ఈ అవగాహన కార్యక్రమంలో వై పి ఆర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబుపై పోలీసులకు ఫిర్యాదు

**నందికొట్కూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నరాచంద్రబాబునాయుడును అసభ్య పదజాలతో తిట్టిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతు పట్టణ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి టిడిపి మమిళా అధ్యక్షురాలు మీనాక్షిదేవి ఫిర్యాదు చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో అనురాధ, కవిత, మల్లికార్జురెడ్డి పాల్గొన్నారు.



## వెల్దుర్తిని సాంకేతికపరంగా అభివృద్ధి చేసి చూపిస్తా

**- ఎన్నారై అనిల్‌కుమార్‌గౌడ్**



**వెల్దుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** వెల్దుర్తి గ్రామాన్ని డిజిటల (సాంకేతికపరం) గా అభివృద్ధి చేసి చూపిస్తానని వెల్దుర్తి పట్టణానికి చెందిన ఈ.యల్.రమణగౌడ్ కుమారుడు మలేషియాలో ఉంటున్న ఎన్నారై ఈ.యల్.అనిల్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఎన్నారై తన స్వగృహంలో ఆదివారం తెదేపా సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటిసి ఈ.యల్.సంజన్నగౌడ్, నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు. అనిల్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన గ్రామానికి తన వంతుగా సేవ చేయాలనే తలంపుతో తమ కుటుంబంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నామని ఆయన అన్నారు. తాను విద్యార్థి సంఘం నాయకునిగా తిరుపతిలో చదివే సమయంలో ఉన్నానని గుర్తు చేశారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులు 10 మంది విదేశాలలో వివిధ కంపెనీలు నడుపుతున్నామన్నారు. నేడు యువత మద్యానికి బానిసై, ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. తమ కుటుంబపెద్దలు రాజకీయంగా చాలా పదవులు అనుభవించారని, తనకు రాజకీయాలపై ఆసక్తి ఉండడంతో వస్తున్నామన్నారు. తమ కుటుంబంపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవన్నారు. తమ కుటుంబానికి పత్తికొండ ఎమ్మెల్యే, అన్నివర్గాల నాయకులు, ప్రజలు, కులసంఘాల నాయకులు సహకరిస్తారని గట్టిగా నమ్ముతున్నామన్నారు. తాము పదవులు తీసుకొని సంపాదించుకోవాలని రాజకీయాల్లోకి రావడం లేదని వెల్దుర్తి గ్రామపంచాయతీని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు వస్తున్నామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మా కుటుంబాన్ని అన్నివర్గాల ప్రజలు ఆదరించాలని అభివృద్ధి చేసి చూపిస్తామని వేడుకున్నారు. తమకు ఆ కలియుగదైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉన్నాయన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానంకు సంబంధించి పట్టణంలోని 3 వార్డులకు ఒక గదిని ఏర్పాటుచేసి సాంకేతిక విద్యను విద్యార్థులకు అందిసా ్తమని ఆయన హామీ ఇచ్చారు. తెదేపా సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటిసి ఈ.యల్.సంజన్నగౌడ్, ఎన్నారై ఈ.యల్.అనిల్‌కుమార్ గౌడ్, నాయకులు రమణగౌడ్, నాగనాథంగౌడ్, శ్రీనివాసులుగౌడ్, హరీష్‌గౌడ్, అభిలాష్‌గౌడ్, ధనుంజయగౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడిపై అసభ్య వ్యాఖ్యలు సిగ్గుచేటు

**- సభ్య సమాజం తలదించుకునేలా అంబటి వ్యాఖ్యలు**

**- టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, టీడీపీ మండల కో కన్వీనర్ జాకీర్**



**హొళగుంద, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుఇపై వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కేఎండీ ఆదాం, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్, మంగళి వెంకటేష్, ల్యాబ్ గిరి, రామంజి తీవ్రంగా ఖండించారు. ఆదివారం వారు హొళగుంద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబటి రాంబాబు నోటిని అదుపులో పెట్టుకోవాలన్నారు. లేనిపక్షంలో రాజకీయంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అంబటి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం మొత్తం తలదించుకునేలా ఉన్నాయని, ఇలాంటి మాటలు మాట్లాడే వ్యక్తిని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి, నాలుగు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబునాయుడు నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృది పథంలో ముందుకు తీసుకెళ్తుంటే ఆ విజయాన్ని ఓర్వలేక వైసీపీ నాయకులు బూతుల పురాణంతో చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి చీఫ్ రాజకీయాలను ప్రజలు ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. రాజకీయంగా విమర్శలు చేయాలంటే పాలన, విధానాలపై చేయాలని, కానీ వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమన్నారు. ముఖ్యంగా 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన గౌరవనీయ నేతపై ఈ స్థాయిలో వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగిస్తుందని హెచ్చరించారు. ఇలాంటి బూతు రాజకీయ సంస్కృతిని ప్రోత్సహించే నేతలను రాజకీయంగా బహిష్కరించాలని, అవసరమైతే ఇలాంటి పార్టీలపై ఎన్నికల సంఘం కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. సర్పంచ్ హేసన్‌దీదీ, నాగప్ప, వెంకటేష్, ల్యాబ్ గిరి, రారావి సిద్ధు, ఇబదుల్లా, ఆలం, లతీఫ్ పాల్గొన్నారు.

## బిసివై కర్నూలు జిల్లా కన్వీనర్‌గా ఎల్లార్తి అర్జున



**ఆస్పరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** భారత చైతన్య యువజన పార్టీ కర్నూలు జిల్లా కన్వీనర్గఆ ఎల్లార్తి వాల్మీకి అర్జున ను నియమించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అయనకున్న నిబద్దత, క్షేత్రస్థాయిలో ప్రజలతో ముఖ్యంగా వాల్మీకి సామాజిక వర్గంతో ఆయనకున్న సత్స సంభంధాలను గుర్తించి బిసివై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ కీలక భధ్యతను అప్పగించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు తమ అధినేతత తనపై నమ్మకం ఉంచి జిల్లా పదవి భాధ్యతలు అప్పగించి నందుకు పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## రుద్రకోటేశ్వరా... నీ దర్శనం మాకు దొరికేనా..

**- శివస్వాములు... - ఫారెస్టు అధికారుల నిర్వాహకంతో శివస్వాములకు దక్కని రుద్రకోటేశ్వరుడి దర్శనం - రుద్ర కోటేశ్వరుని దర్శనార్థం పౌర్ణమి రోజున తరలిన శివస్వాములు**



**గడివేముల, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** గడివేములలో శివదీక్షల్లో ఉన్న శివస్వాములు రుద్ర కోటేశ్వరస్వామి దర్శనార్థం రుద్రకోడూరు క్షేత్రానికి వెళ్లడానికి ఆదివారం సాయంత్రం 3 గంటలకు నల్ల కాలువ గ్రామం దాటి ఫారెస్టు చేరుకోగా, అక్కడ ఫారెస్టు సిబ్బంది కొద్దిసేపట్లో పంపుతామని చెప్పి శివస్వాములను ఆపి, దాదాపుగా 4 గంటలుగా సమయం నిరీక్షించారు. రాత్రి 8 గంటలవుతున్నా కూడా శివస్వాములను పంపకుండా ఆపేశారు. ఫారెస్టు డీఎఫ్ఓ ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని వెళ్లలని శివదీక్ష స్వాములను రోడ్డుపై అడ్డగించారు. పౌర్ణమి సందర్భంగా రుద్రకోడూరు క్షేత్రానికి చేరుకుని రుద్ర కోటేశ్వరస్వామి దర్శనం చేసుకుని రాత్రి నిద్ర చేయాలన్న శివస్వాముల ఆశలు అడియాసలయ్యాయి. దీంతో శివస్వాములు ఫారెస్టు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఫారెస్టు అధికారులు ఇలా చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశరు. రాత్రి 8 గంటల తరావ్త శివస్వాములకు రుద్ర కోటేశ్వరస్వామి దర్శనానికి అనుమతినిచ్చి, త్వరగా రుద్ర కోటేశ్వరస్వామి దర్శనం ముగించుకుని వెంటనే తిరిగి రావాలని ఫారెస్టు అధికారులు ఆదేశాలు ఇచ్చారని గడివేముల శివస్వాములు తెలిపారు.

# ఘనంగా బసవేశ్వరస్వామి.. రథోత్సవం

– భారీగా తరలివచ్చిన భక్తులు
– భక్తుల జయజయ ధ్వనులతో ముందుకు కదిలిన రథ చక్రాలు





**హాలహర్వి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;**
మండల పరిధిలోని బాపురం గ్రామంలో ఆదివారం శ్రీ బసవేశ్వరస్వామి రథోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి పూజ, గంగాపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గంగపూజతో కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు వీరభద్రస్వామి వేషధారణతో ఖడ్గ ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం నందికోలు కోలాట, మంగళహారతులు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి రథోత్సవం కోసం భక్తులు పూలమాలలు వేసి ఊరేగించారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించి రథంపై ప్రతిష్టించారు. ఆలయ పూజారులు వీరయ్య, జె.హొసల్లి మఠం పీఠాధిపతి శంభులింగస్వామి రథానికి పూజలు చేశారు. భక్తుల జయ జయ ధ్వనులతో రథ చక్రాలు ముందుకు కదిలాయి. దీంతో భక్తులు అరటి పండ్లను రథంపైకి విసురుతూ భక్తిని చాటుకున్నారు. రథాన్ని ఎదురు బసవన్నగుడి వరకు లాగి అక్కడ బసవన్నకు పూజలు చేసి, తిరిగి రథాన్ని యదా స్థానానికి లాగారు. రథోత్సవ ఉత్సవాలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. స్వామివారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండయ్యస్వామి, గ్రామపెద్దలు చెన్నప్ప, పంపన్నగౌడ్, నాగన్నగౌడ్, బసవరాజు, శివరాజు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వృద్ధ మహిళపై అత్యాచారయత్నం కేసులో.. నిందితుడి అరెస్టు

: నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ అత్యాచారయత్నం కేసునమోదు

**బనగానపల్లె ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



మండలం లోని యనకండ్ల గ్రామంలో గత నెల 15వ తేదీన ముద్దవరం లక్ష్మమ్మ అనే వృద్ధ మహిళపై అదే గ్రామానికి చెందిన దాట్ల అమర్నాథ్ అనే వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడ్డ సంఘటనలో ఆదివారము పోలీసులు నిందితున్ని అరెస్టు చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అత్యాచారయత్నం కేసు నమోదు చేశారు. డోన్ డి.ఎస్.పి శ్రీనివాసులు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల మేరకు గత నెల సెప్టెంబర్ 15వ తారీఖున య నకండ్ల గ్రామానికి చెందిన ముద్దవరం లక్ష్మమ్మ( 70)అనే వృద్ధ మహిళ సాయంత్రం సమయం లో పశువులకు గడ్డి తీసుకుని వచ్చేందుకు పొలం వైపు వెళ్ళగా అదే గ్రామానికి చెందినదాట్ల అమర్నాద్( 22)అనే వ్యక్తి ఒంటరిగా వెళ్తున్న ఆమెను అనుసరించి వెనుక వైపు నుండి ఆమెను పట్టుకొని ఆమెపై అత్యాచారం చేసేందుకు బలాత్కరించి గాయపరిచాడని ఆ అవమాన భారంతో ఆ వృద్ధ మహిళ వారం రోజుల తర్వాత చనిపోయింద న్నారు. వృద్ధ మహిళ కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయా న్నారు. నిందితుడిపై ఇవే కాకుండా గ్రామంలో జరిగిన మరో రెండు సంఘటన ల్లో ఇతని పై కేసులు ఉన్నట్లు తెలిసిందన్నారు ఆ కేసుల్లో కూడా మహిళలపై అత్యాచారం యత్నం చేసేందుకు నిందితుడు ప్రయత్నించి నట్టు నమోదయాయని తెలిపారు .ఈ కేసులో నిందితుడి పై అత్యాచార యత్నం, ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేశామని నిందితుడికి కఠిన శిక్ష పడేలా కేసు రూపొందించినట్లు వెల్లడించారు. ఈ కేసును దర్యాప్తు చేసి నిందితున్ని పట్టుకొన్న పట్టణ, గ్రామీణ సీఐ లు ప్రవీణ్ కుమార్, మంజునాథ్ రెడ్డి, గ్రామీణ ఎసై కల్పనను పోలీసులను డిఎస్పీ అభినందించారు.

## అంబాటి రాంబాబు పై దాడి చేయడం ఆమానుషం



**డోన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**
రాష్ట్ర మాజీ మంత్రి అంబటి రాంబాబు పై టిడిపి నాయకులు దాడులు చేయడం అమానుషమని డోన్ నియోజకవర్గ పరిశీలకులు దేశం సుధాకర్ రెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వైఎస్ఆర్సిపి నాయకులపై దాడులు చేస్తున్నారని విమర్శించారు శాంతి భద్రతలు కల్పించడంలో పూర్తిగా పోలీసు అధికారులు విఫలమయ్యారని విమర్శించారు కల్తీ లడ్డు వ్యవహారం కేసులో కల్తీ లేదని నివేదించిన సిబిఐ అధికారులు చెప్పడం వలన కూటమి ప్రభుత్వానికి మింగుడు పడడం లేదని విమర్శించారు ఏపీలో రాష్ట్రపతి పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు వైఎస్ఆర్సిపి నాయకులు పై ఇలాగే దాడులు చేస్తే మాత్రం సహించే ప్రసక్తి లేదని హెచ్చరించారు కల్తీ లడ్డు విషయంపై సి.బి.ఐ అధికారులు వైయస్ఆర్ సీపీకి ఎటువంటి సంబంధం లేదని తెలపడంతో జీర్ణించుకోలేని కూటమి ప్రభుత్వం నాయకులు తప్పులు కప్పిపుచ్చుకోవడానికి వైసిపి నాయకులు పై దాడి చేస్తున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బద్దల రాజ్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకెర్ హుస్సేన్ కౌన్సిలర్ దినేష్ గౌడు హార్ట్ రమణ దొరపల్లి చిరంజీవి నాగిరెడ్డి కోఆప్షన్ నెంబర్ కుమ్మరి రాజు ఆర్ ఇ రాజ వర్ధన్ 26 వార్డు ఎగ్జిక్యూటివ్ నెంబర్ రవి గౌడ్ మోహన్ పెయింటర్ వెంకటేష్ గడ్డం సురేష్ వడ్డే రంగస్వామి సుంకన్న లక్ష్మిరెడ్డి ఎల్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## అంబటీ నీది నోరా..? : యంపిబైరెడ్డి

: అంబటిరాంబాబుపై నంద్యాల జిల్లాలో అన్ని పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదు చేయాలి

**నంద్యాల, పిబ్రవరి 1,ప్రభాతవార్త్రప్రతినిధి**



వైఎస్ఆర్సిపి నాయకుడు మాజీ మంత్రి అయిన అంబటి రాంబాబు నీతి నోరా పేద దిబ్బనా సభ్య సమాజము తల దించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పై చేసిన నుచిత వాఖ్యలపై నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబిరి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజకీయాల్లో స్థాయిని మరిచి సంస్కారానిక్న వదిలేసి మాట్లాడము వైసిపి నేతలకు అలవాటు మారిందని యంపి మండిపడ్డారు.గత ఎన్నికల్లోప్రజలు తిరస్కరించినా వైసిపి నాయకుల్లోమార్పు రాలేదని రాష్ట్రంలో వైసిపి తన పార్టి నాయకలతో ఇలాంటి రెచ్చగొట్టే వాఖ్యలు చేయించి శాంతి భద్రతల సమస్యను చూపించాలని చూస్తోందని అరోపించారు. వైసిపి నేత అంబటి సియం చంద్రబాబునాయుడపై చేసిన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగముగా క్షమాపణ చెప్పాలని అమె డిమాండు చేశారు. నంద్యాల పార్లమెంటు పరిదిలో అన్ని పోలీసు స్టేషన్ల్లో వైసిప నేత అంబటిరాంబాబుపై కేసులు పెట్టాలని యంపి పిలుపు నిచ్చారు.

## బసవేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**హాలహర్వి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;**
మండలంలోని బాపురం గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ బసవేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి బసవేశ్వరస్వామి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు ఎమ్మెల్యే విరుపాక్షి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే విరుపాక్షి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు చెన్నప్ప, వీరేషప్ప, యల్లప్ప, క్రిష్ణమూర్తి, నాగన్నగౌడ్, వీరభద్రగౌడ్, చంద్రశేఖర్, బసిరెడ్డి, రవి, దిబ్బలింగ, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరులో అమ్మవారికి చీర సారా అందించిన కోట్ల సూర్య

**కోడుమూరు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః**



కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి తిరుణాల ఉత్సవాలకు ఆయా రాజకీయ పార్టీల నేతలు పోటెత్తారు. ఈ ఉత్సవాలను పురస్కరించు కొని ప్రతి ఏటా కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం నుంచి అమ్మవారికి చీర సారాను అందించడం ప్రతి ఏటా సాంప్రదాయంగా వస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే ఆదివారం పాలక వర్గం ఆహ్వానం మేరకు మాజీ కేంద్ర మంత్రి,డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అమ్మవార్ల జాతర ఉత్సవాలకు హాజరయ్యారు. ముందుగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి సర్పంచ్ భాగ్యరత్నతో పాటు పాలక వర్గంతో కలిసి పట్టణ టీడీపీ శ్రేణులతో కోట్ల సూర్య ఆలయ సందర్శనకు వచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు ఎంతో ఉత్సహాలతో పట్టణన పురవీధుల గుండా ప్రదర్శనగా డప్పువాయిద్యాలు,బాణ సంచాలు పేలుస్తూ ఆలయ సన్నిధికి ప్రదర్శనగా ఆలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు కోట్ల సూర్యకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక చేశారు. కోట్ల వెంట స్థానిక మాజీ సర్పంచులు,సి.బి లత,కె.యి రాంబాబు,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కె.మధుసూదన్‌రెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, పంచాయతీ సిబ్బంది వెంకటేశ్వర్లు, సురేష్, స్థానిక టీడీపీ శ్రేణులు కె.యి విజయ్‌గౌడ్, ఇ.కిశోర్‌గౌడ్,కె.యి శేఖర్ గౌడ్,ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రయ్య,పశువైద్య డాక్టర్ రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు అసలు నీకు బుద్ది జ్ఞానం ఉందా -ఎమ్మేల్యే

**నందికొట్కూరు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**




ఓ విజనరీ కలిగిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఉద్దేశించి ఇష్టాను సారంగా దూసిస్తావా అసలు నీకు బుద్ది జ్ఞానం ఉందా అని నిమోజకవర్గం ఎమ్మేల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మేల్యే మాట్లాడుతు టిడిపి అంటేనే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని మా నాయకుడు ఆదేశాలతో బాధ్యత కలిగిన వారిగా ఉన్నామని, ఒక ముఖ్యమంత్రిని విమర్శించే ముందు నాలుకను అదుపులో పెట్టుకోవాలని ఇష్టానుసారంగా మాట్లాడుతు కులమతాల మధ్య చిచ్చుపెడితే మీకు శిక్షతప్పదని, మీ నాయకుడు ఆదేశాల మేరకు చిందులు వేస్తే 11 సీట్లు ఇచ్చిన ప్రజలు అవి కూడా లేకుండా చేస్తారన్నారు. రాజకీయ విమర్శలు చేస్తే వాటికి సమాధానం చెబుతామని అంతే కానీ బూతులు మాట్లాడితే నీకు ప్రజలే బుద్ది చెబుతారని, మీ నాయకుడి మెప్పు కోసం సి.ఎం.పై అవాకులు చవాకులు పేలుతూ మహిళలను కించపరిచేలా మాట్లాడితే మీకు రాజకీయ సమాధి తప్పదని ఎమ్మేల్యే హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు పలుచాని మహేశ్వర్‌రెడ్డి, జి.మోహన్‌రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షురాలు మీనాక్షి, జిల్లా ఉపాధ్యాక్షురాలు ప్రసన్నలక్ష్మి, డా.వనజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి చీర సారా అందించిన ఎమ్మేల్యే బొగ్గుల దస్తగిరి

**కోడుమూరు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః**



పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి జాతర ఉత్సవాల సందర్భంగా ఆదివారం కోడుమూరు టీడీపీ శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి అమ్మవారికి చీర సారా అందించారు. ముందుగా స్థానిక టీడీపీ నాయకులు కె.యి బడెసాగౌడ్‌కు సంబంధించిన హోటల్ నుంచి ఎమ్మేల్యే బొగ్గుల దస్తగిరి టీడీపీ శ్రేణులతో కలిసి శ్రేణులతో భారీ ప్రదర్శనంగా ఆలయంకు చేరుకున్నారు. ఈ ప్రదర్శనలో శ్రేణులు ఆడంబరాలతో పట్టణ పురవీధుల గుండా డప్పు సప్పట్లతో బాణ సంచాలు కాలుస్తూ ఊరేగిపుంగా ఆలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఎమ్మేల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మేల్యే ఆలయంలో అమ్మవారికి చీర సారా అందించి ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు అనుగొండ రామక్రిష్ణారెడ్డి,గంగాధర్‌నాయుడు,కె.యి బడెసాగౌడ్, గోపాల్ నాయుడు,బలరామ్,మధు,జిల్లా మాల మహనాడు ప్రధాన కార్యదర్శి మునిస్వామి, బ్రీటీష్ రాముడు, ఇ.రవీంద్రగౌడ్, భాస్కర్, సీతా రాముడు,ప్యాలకుర్తి వెంకటేశ్వర్లు,లద్దగిరి పట్టెమధు, వర్కూరు క్రిష్ణ,ఎల్లప్పనాయుడు,వర్కూరు అయ్యప్ప, క్రిష్ణాపురం శంకర్‌రెడ్డి, పురుసోత్తమరెడ్డి, ఇంతియాజ్, నిహార్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరులో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్దం చేసిన ఎమ్మేల్యే బొగ్గుల దస్తగిరిః కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మ ంత్రి నారా లోకేష్‌లపై అణుచిత వ్యాఖ్యలను చేసిన అంబటి రాంబాబు వైఖరిని నిరసిస్తూ ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ దీనికి నిరసనగా స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర ఎమ్మేల్యే బొగ్గుల దస్తగిరి టీడీపీ శ్రేణులతో కలిసి మాజీ మ ంత్రి వైసీపీ నాయులు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను ధగ్దం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండి కూటమి ప్రభుత్వ ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారాలోకేష్‌లపై అణుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. తక్షణమే అంబటి రాంబాబు భేషరత్తుగా క్షమాపణ చేయాలని డిమాండు చేశారు. తిరుమల లడ్డు ప్రసాదంలో అడ్డంగా దొరికారని, ఇలాంటి పాపాలు బయట పడడంతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలపై.. టిడిపి శ్రేణుల ఆగ్రహం

: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ఆత్మకూరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అవమానకర వ్యాఖ్యలపై శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఆదివారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలోని గౌడ్ సెంటర్ వద్ద టీడీపీ శ్రేణులు అంబటి రాంబాబు దిష్టిబొమ్మతో ఆందోళన చేపట్టారు. చెప్పులతో కొడుతూ.. అంబటి వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ప్రజలకు అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా తరలివెళ్లి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి కి అంబటి రాంబాబు పై ఫిర్యాదు చేశారు. సీఎం చంద్రబాబు పై అసభ్య పదాలతో దూషించిన అంబటి రాంబాబు పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ... తన పార్టీలో మంత్రిగా పనిచేసిన ఒక నాయకుడు ముఖ్యమంత్రిపై ఇష్టం వచ్చినట్లు అవమానకర రీతిలో మాట్లాడితే దాన్ని ఖండించాల్సింది పోయి సమర్థిస్తున్న జగన్మోహన్ రెడ్డి నువ్వు మనిషివేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు . ప్రపంచం గర్వించదగ్గ నాయకుడిగా, ఉమ్మడి రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసి, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న ఒక విజనరీ లీడర్ పై సిగ్గు,లజ్జ వదిలేసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన తన పార్టీ నాయకుడిపై చర్యలు తీసుకోకుండా, సమర్థిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఈ సమాజానికి చాలా ప్రమాదకరమన్నారు. తన నీచ రాజకీయాలను తమ పార్టీలోని నాయకులందరికీ నేర్పి రాజకీయ తీవ్రవాదులకు గురువుగా తయారయ్యార న్నారు. జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని గుర్తించే గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన ఇప్పటికీ జగన్ కు బుద్ధి రాలేదని, భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కనుమరుగైపోవడం ఖాయమన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని జగన్మోహన్ రెడ్డి, అంబటి రాంబాబు లు రాష్ట్ర ప్రజలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు రవీంద్రబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, మైనార్టీ సెల్ నాయకులు నాఘర్ ఖాన్, కలిముల్లా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, అలీ హుస్సేన్, తిమోతి, సతీష్ బాబు, నబీ, దినకర్, శివ ప్రసాద్, మోమిన్ ఖలీలుల్లా, రమేష్, లింగస్వామి, గౌస్, పెద్దన్న, పసిపిల్ మున్నా, ఫరూక్, ఆరీఫ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# భక్తి శ్రద్దలతో సిద్ధారుడా.. స్వామికి రథోత్సవం..

– ఆద్యాత్మికం సిద్దారుడా స్వామి మఠం..

**కోసిగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
కోసిగిలోని ఉరుకుంద రోడ్డు నందు నిర్మించిన శ్రీ సిద్దారుఢా స్వామి దేవాలయంలో స్వామి వారి పల్లకోత్సవం భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన జరిగి తొమ్మిది సంవత్సరాలు అయిన సందర్భంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో ఈ కార్య క్రమం నిర్వహించారు. ముందుగా మాఘ పౌర్ణమి శుభ సందర్భంగా ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, మంగళ హారతి జరిగింది.. అలాగే దేవాలయంలో సిద్దారుఢా స్వామి, నంది, పార్వతీ పరమేశ్వరుడు, సీతారామలక్ష్మన్న, అంజినేయ స్వామి విగ్రహాలతో పాటు, నవ గ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో మహాస్వాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.. అంతేకాక 5 అడుగుల ఎత్తున ఉన్న రథంలో ఉత్సవాన్ని నిర్వహించి. అంతకు ముందుగా స్వామి వారిని పుర వీదుల గుండా పల్లకిలో ఊరేగించారు. అభినవ శివపుత్ర స్వాముల శిష్యులైన అరికెర లక్ష్మీదేవమ్మ, వీరరాజుల దొర గృహంను సందర్శించారు.. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వచ్చిన సద్గురువులకు పాదపూజ నిర్వహించారు.. అలాగే గురుభక్తి కలిగిన శంకర్‌బాబు, స్వాతి దంపుతులు అభినవ సిద్దారుడ స్వామికి నాణెంలతో తులాభారం వేసి తన భక్తిని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో అరుడాజ్యోతి నిజానంద స్వాములు, ఉరవకొండ శ్రీ గవిమఠం సంస్థాన పీఠాధిపతి



కరిబసవరాజేంద్ర మహా స్వాములు, హాల్వీ సంస్థాధిపీఠాధిపతి శ్రీ అభినవ మహంతేశ్వర స్వామి, మాతృశ్రీ అనంతాగిరిలు, హుబ్లీ పీఠాధిపతులు అభినవ సిద్దారుఢాస్వాములు, కోసిగి భక్త జనులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో అంబటి రాంబాబు శవయాత్ర



**కర్నూలు హాస్పటల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలో అంబటి రాంబాబు శవయాత్రను ఐటిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు గట్టు తిలక్ నిర్వహించారు.శివయాత్ర కర్నూలు గాయత్రి ఎస్టేట్ సర్కిల్ నుంచి కర్నూలు కలెక్టరేట్ వరకు నిర్వహించారు.అంబటి రాంబాబు అమర్ రహే...జగన్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఊరేగింపును కొనసాగించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం ముందు అంబటి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా గట్టు తిలక్ మీడియాతో మాట్లాడుతూ అంబటి రాంబాబు చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వైసీపీ నాయకుడు చంద్రబాబు నాయుడుని విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడును అవమానకరమైన రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చి కమిటీ హాల్ ప్రారంభోత్సవం



**అవుకు ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:**
అవుకు పట్టణంలోని ఎస్సీ కాలనీలో స్వర్గీయ కాటసాని నాగార్జున రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నిధులతో సిఎస్ఐ చర్చి కమిటీ హాల్ ను నూతనంగా నిర్మించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ముందుగా పట్టణానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేకు క్రైస్తవ సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాలెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రామన్న, వాయునందన గౌడ్, సుబ్రహ్మణ్యం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు అక్రమ అరెస్టును ఖండించిన ఎమ్మేల్యే



**ఆలూరు,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:**
మాజీ మంత్రి అంబటి రాంబాబు ను అరెస్టును ఆలూరు ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి ఖండించారు. ఆదివారం స్తానిక అంబేద్కర్ సర్కిల్ నందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.. అనంతరం ఆయన మాట్లాడుతు లడ్డు వివాదాన్ని డైవర్ట్ చేయడానికి కూటమి ప్రభుత్వం అంబటిని అరెస్టు చేశారన్నరు. కలియుగ వేంకటేశ్వరస్వామి వారి ప్రసాదం లడ్డులో కల్తీ జరిగిందంటూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి అబద్ధపు మాటలు చెప్పి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఆయన విమర్శించారు. సిబిఐ అధికారులు విచారణలో లడ్డులో కల్తీ లేదని క్లియరెన్స్ ఇచ్చారని దీనిని జీర్ణించుకోలేని టిడిపి వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని, వైసిపి నాయకులు ఇలాంటి కేసులకు భయపడేదిలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల కన్వీనర్ మల్లికార్జున, అరికెర వేంకటేశ్వర్లు,, బాస్కర్‌నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్తః**



కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగలు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్‌టీటీపిఎస్.//. మీకోసం.ఏపీ. జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.